# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## వరంగల్ హనుమకొండ

మంగళవారం 20 జూన్ 2023
TUESDAY, JUNE 20, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు : 16
PAGES




మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద జరిగిన హరితోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రంలో కలెక్టర్ ప్రావీణ్య,డీఎఫ్‌వో వసంత



కట్ర్యాలలో దశాబ్ది సంపద వనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్



## ప్రకృతి వనాలతో గ్రామాల వికాసం

- హరితహారంతోనే రాష్ట్రంలో వర్షపాతం పెరిగింది
- మొక్కలతో పల్లెలకు నూతన శోభ
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- కట్ర్యాలలో దశాబ్ది సంపద వనం ప్రారంభం

12లో

## హరితహారం

# ప్రగతికి సోపానం

12లో

- వనాలతోనే వర్షాలు అధికమనేది తేటతెల్లం
- మొక్కలను కన్నబిడ్డల వలె కాపాడు కుంటేనే భవిష్యత్తు
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- మైలారంలో ఘనంగా తెలంగాణ హరితోత్సవం
- కలెక్టర్ ప్రావీణ్య, డీఎఫ్‌వో వసంత హాజరు

హరితహారం ప్రగతికి సోపానమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమీపంలో జిల్లా అటవీ శాఖాధికారి వసంత సారథ్యంలో తెలంగాణ హరితోత్సవం నిర్వహించారు. తొలుత కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి దశాబ్ది సంపద వనంలో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. మొక్కలను కన్నబిడ్డల వలె కాపాడుకుంటేనే భావితరాల మనుగడ సాధ్యమని, వనాల పెంపుతోనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని పేర్కొన్నారు. తర్వాత మొక్కలు నాటి సంరక్షిస్తామని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

**- రాయపర్తి, జూన్ 19**



కాకతీయ జూపార్కులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

12లో

## ఆకుపచ్చ తెలంగాణే

# సర్కారు లక్ష్యం

- హరితహారంతో పెరిగిన అటవీ విస్తీర్ణం
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి
- పచ్చదనం పెంపునకు అధికారులు కృషిచేయాలి
- అభివృద్ధిపై ప్రజలకు వివరించేందుకే దశాబ్ది ఉత్సవాలు
- ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి.. పర్యావరణాన్ని కాపాడాలి
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- హంటర్ రోడ్డులోని కాకతీయ జూపార్కులో హరితోత్సవం
- హాజరైన కలెక్టర్, మేయర్, గ్రేటర్ కమిషనర్

ఆకుపచ్చ తెలంగాణే సర్కారు లక్ష్యమని చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం హంటర్ రోడ్డులోని కాకతీయ జూపార్కులో జరిగిన హరితోత్సవంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి దాస్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమంతో రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పెరిగిందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపునకు అధికారులు కృషి చేయాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించేందుకే దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**- హనుమకొండ, జూన్ 19**

## అడవులతోనే మానవాళి మనుగడ

- హరితహారంతో రాష్ట్రంలో 7 శాతం పెరిగిన అడవులు
- నియోజకవర్గంలో 7,333 ఎకరాలకు పోడు పట్టాలు
- 3271 మంది గిరిజనులకు లబ్ధి
- ఇకపై పోడు చేస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- పాకాల అడవుల్లో ఘనంగా హరితోత్సవం

3

## త్వరలో గౌరవెల్లిలో

# జల సవ్వడి

- వారం రోజుల్లో ప్రాజెక్టు పూర్తి
- 25వ తేదీ తర్వాత మోటార్లు నడిపిస్తాం
- సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- తొందర్లోనే గండిపల్లి ప్రాజెక్టు పనులు షురూ చేస్తాం
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

3



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



## సర్కారు సంకల్పం..

# విద్యా వికాసం

- విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు
- కార్పొరేట్‌ను తలదన్నేలా ప్రభుత్వ స్కూళ్లు
- 'మన ఊరు-మన బడి'తో మహర్దశ
- గుణాత్మక విద్యవైపు అడుగులు
- ఆహ్లాదం పంచుతున్న సరస్వతీ నిలయాలు
- నేడు విద్యా దినోత్సవం

IV